





# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 10-08-2023 సంపుటి : 04 సంచిక : 301 పేజీలు : 8 వెల : రూ 3-00

# వైఎస్సార్ కళ్యాణమస్తు డబ్బులు జమ



**అర్హులైన 18,883 జంటలకు రూ.141.60 కోట్ల ఆర్థికసాయం**
**ఆడపిల్లల చదువ్రకలు ప్రోత్సాహం కలిగించేలా పథకం**
**పేదలకు పెళ్లిల్లు భారం కాకుండా అమలు చేస్తున్నాం**
**పథకం అమలుపై సిఎం జగన్ వివరణ**





అమరావతి,అగస్టు9: వైఎస్ఆర్ కళ్యాణమస్తు,వైఎస్ఆర్ షాదీ తోఫా. ఏప్రిల్-జూన్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 18,883 జంటలకు రూ. 141.60 కోట్ల ఆర్థికసాయాన్ని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి తల్లుల ఖాతాల్లో సీఎం వైయస్.జగన్ జమ చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ..ఆడపిల్లల చదువులను ప్రోత్సహిస్తూ...దేవుడి దయతో ఈ రోజు మరో మంచి కార్యక్రమానికి ఇక్కడ నుంచే శ్రీకారం చుడుతున్నామన్నారు. వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా అనే ఈ రెండు కార్యక్రమాలు చదువులను మరింత ప్రోత్సహిస్తూ.. ఆడిపిల్లలు గొప్పగా చదివేటట్టు ప్రోత్సహిస్తూ.. ఆ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచే మంచి కార్యక్రమాలని అన్నారు. పేదరికంలో ఉన్న నా ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు, నా దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లల కోసమే ఈ పథకం ప్రవేశ పెట్టామని అన్నారు. వారి జీవితాల్లో వెలుగులు నింపాలని, అప్పులు పాలయ్యే పరిస్థితి లేకుండా, రాకుండా పెళ్లిళ్లు జరిగే పరిస్థితి రావాలని ఆ పిల్లలు బాగా చదివి ప్రతి ఒక్కరూ డిగ్రీవరకు వెళ్లే పరిస్థితి రావాలన్న తలంపుతో ఈ కార్యక్రమం చేస్తున్నామన్నారు. 18,883 జంటలకు రూ. 141 కోట్ల ఆర్థిక సహాయం. ఈ ఏడాది ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలలకు సంబంధించి పెళ్లిళు అయిన వారితో పాటు 2023 జనవరి నుంచి మార్చి వరకు వివాహాలు అయి వారిలో కూడా ఏ కారణంగానైనా సర్టిఫికెట్ సకాలంలో సమర్పించలేకపోవడం, అధికారులు తనిఖీకు వచ్చినప్పుడు ఆ సమయంలో లేకపోవడం వంటి రకరకాల కారణాలతో.. ఆ పీరియడ్‌లో రానివారుంటే, అలా మిగిలిపోయిన వారిని కూడా ఇందులో కలిపి ఇవాళ ఈ సహాయం చేస్తున్నాం. మొత్తంగా 18,883 జంటలకు సంబంధించి ఈ రోజు రూ. 141 కోట్ల ఆర్థిక సహాయం తల్లుల ఖాతాల్లోకి జమ చేస్తున్నాం.గతేడాది అక్టోబరు నుంచి ఈ యేడాది మార్చి వరకు రెండు విడతల్లో ఈ పథకాన్ని అమలు చేసాం. ఈ మూడు విడతల్లో రూ. 267 కోట్లు .... పిల్లల చదువులను ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేశాం.ఈ కార్యక్రమంలో ఇప్పటికే 35,551 జంటలకు మేలు జరుగుతుంది. ప్రతి ఏడాది మూడునెలలకొకమారు చొప్పున నాలుగు విడతల్లో కళ్యాణమస్తు కార్యక్రమం జరుగుతుంది. 86శాతం మంది డిగ్రీ అమ్మాయిలే...ఇవాళ ఇచ్చే 18,883 మంది పిల్లలకు సంబంధించిన విషయాలను గమనిస్తే... కొన్ని మనసుకు సంతోషాన్నిచ్చే విషయాలు కనిపిస్తాయి. ఇందులో 18 నుంచి 21 సంవత్సరాల వయస్సులో ఉన్న అమ్మాయిల వివరాల లెక్క చూస్తే.. 8,524 మంది చెల్లెమ్మలు ఉన్నారు. ఇందులో అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన వీటన్నింటి వల్లా లబ్ధి పొంది డిగ్రీ కూడా చదివిన, చదువుతున్న వారు 7,344 మంది ఉన్నారు. అంటే 8,524 మంది చెల్లెమ్మల్లో డిగ్రీ, ఇంజనీరింగ్ వంటి కోర్సులును 86 శాతం మంది చదువుతున్నారు. పదోతరగతి నుంచి ఇంటర్ వరకు అమ్మఒడి, ఆ తర్వాత డిగ్రీలో విద్యాదీవెన, వసతి దీవెన ద్వారా మేలు పొందారు. అంటే పెళ్లిళ్లు చేసుకోవాలన్న ఆలోచన పక్కనపెట్టి, చదువుమీద ధ్యాసపెట్టి డిగ్రీలు పూర్తి చేసుకుని, చదువులు పూర్తి చేసుకుని పెళ్లిళ్లు చేసుకుంటున్నారు 86 శాతం మంది ఉన్నారు. నిజంగా మనం అనుకున్న లక్ష్యం, ఏం సాధించాలని మనం తాపత్రయపడ్డామో అది ఈ లెక్కలు చూసినప్పుడు మనకు అర్థం అవుతుందని జగన్ అన్నారు. మనం పెడుతున్న ఈ నమ్మకం వల్ల... పేద సామాజిక వర్గాల్లో పిల్లలు గొప్పగా చదివే పరిస్థితి రావాలి. ప్రతి ఒక్కరికీ కనీసం డిగ్రీవరకు చదివి.. ఆ సర్టిఫికేట్ చేతిలో ఉండే పరిస్థితి రావాలన్నారు. పేదరికం నుంచి బయటకు రావాలంటే చదువు అనే బ్రహ్మాస్త్రం ఉండాలని ఆరాటపడుతున్న ప్రభుత్వం మనది. గతంలో కేవలం ఎన్నికలే లక్ష్యంగా పథకాలు తెచ్చారు.రూపాయి ఖర్చు లేకుండా చదివిస్తూ...కానీ ఈ రోజు అలా చేయకుండా.. పదోతరగతి పాస్ అయి ఉండాలన్న నిబంధనను తీసుకొస్తున్నాం. పదోతరగతి పాస్ అయ్యేలా తల్లిదండ్రులు ప్రోత్సహించేటట్టు అడుగులు వేస్తున్నామన్నారు. నా చెల్లెమ్మలకు 18, తమ్ముళ్లకు 21 సంవత్సరాల వయసు ఉండాలనే నిబంధన తీసుకొచ్చాం. దీనివల్ల చెల్లెమ్మలు పదోతరగతి వరకు కచ్చితంగా చదువుతారు. అమ్మఒడి అనే పథకం అందుబాటులో ఉంది కాబట్టి.... చదువు కొనసాగిస్తూ ఇంటర్ మీడియట్‌కు వెళ్తారు. తద్వారా ఇంటర్‌లో కూడా అమ్మఒడి డబ్బులు వస్తాయన్నది ఒక ప్రోత్సాహం కాగా... ఇంటర్ పూర్తి చేస్తారన్నది రెండో అంశం. దానితర్వాత పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్ - విద్యాదీవెన, వసతి దీవెన అనే రెండు పథకాలతోనూ డిగ్రీ, ఇంజనీరింగ్, డాక్టర్ వంటి పెద్ద పెద్ద చదువులున్నీ రూపాయి ఖర్చు లేకుండా.. పూర్తిగా ప్రభుత్వం భరిస్తూ తోడుగా నిలబడుతుంది.అంతే కాకుండా పిల్లల చదువులను ప్రోత్సహిస్తూ.. ప్రతి పాప, పిల్లవాడికి కూడా డిగ్రీలో చేరితే చాలు... వసతి దీవెన అనేపథకం ద్వారా రూ. 20 వేలు వాళ్ల బోర్డింగ్, లాడ్జింగ్ ఖర్చుల కోసం రెండు దఫాల్లో పిల్లల తల్లుల ఖాతాల్లో వేస్తున్నాం. ఒక్కో అమ్మాయి, పిల్లవాడి మీద వాళ్ల డిగ్రీలు పూర్తి చేసేందుకు సంవత్సరానికి మరో రూ. 60వేలు ఒక్కొక్కరికి ఇచ్చినట్టవుతుంది. అప్పటికి ఆడపిల్లలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండుతాయి. 21 ఏళ్ల తర్వాత పెళ్లిళ్లు చేసుకుంటే...ఆ తర్వాత పెళ్లిళ్ల చేసినట్లయితే... మైనార్టీలకు గతంలో రూ. 50వేలు మాత్రమే ప్రోత్సహకంగా ఇస్తామని ప్రకటించి, ఇవ్వకుండా ఎగరగొట్టిన పరిస్థితుల నుంచి ఇప్పుడు షాదీతోఫా కింద ఏకంగా రూ. 1లక్ష ఇచ్చి పెళ్లికి తోడుగా నిలబడే కార్యక్రమం జరుగుతుంది. వికలాంగులకు గత ప్రభుత్వంలో రూ. 1లక్ష ఇస్తామని ప్రకటించి ఎగ్గొట్టారు .ఇప్పుడు మనం వారికి ఏకంగా రూ. 1.50 లక్షలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం. భవన నిర్మాణకార్మికులు గత ప్రభుత్వంలో రూ. 20వేలు ప్రకటించి ఇవ్వకుండా వదిలేస్తే... మనం ఈరోజు రూ. 40వేలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం. ఎస్సీలకు గతంలో రూ. 40 వేలు ప్రకటించి ఇవ్వకుండా వదిలేస్తే.. మన ప్రభుత్వంలో రూ. 1లక్ష ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం.

# పంచాయితీ నిధుల దుర్వినియోగం

**రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌ల ఆగ్రహం**
**నేడు కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసలను**
**పార్టీ శ్రేణులకు అధ్యక్షురాలు పురంధేశ్వరి పిలుపు**



అమరావతి,ఆగస్ట9): పంచాయితీ నిధుల మళ్ళింపు వ్యవహారం పై భారతీయ జనతా పార్టి ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈనెల 10వ తేదీన గురువారం అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాల యాల వద్ద నిరసనలు తలపెట్టాలని పార్టి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పార్టీ శ్రేణలకు దిశానిర్దేశం చేశారు. గ్రామ పంచాయితీల నిధులను జగన్ ప్రభుత్వం దారి మళ్ళించటం పై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నిధులు స్వాహా చేస్తున్నారంటూ, ఇప్పటికే సర్పంచ్ లు ఢిల్లీ వేదికగా ఆందోళనలు కూడ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ లో కూడా మండలాల వారీగా నిరసనలు కొనసాగు తున్నాయి. ఇప్పుడు వీరికి మద్దతుగా రాజకీయ పార్టీలు కూడ రంగంలోకి దిగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయడానికి భారతీయ జనతా పార్టీ సన్నద్ధం అవుతోంది. సర్పంచ్ లు చేస్తున్న ఆందోళనకు గతంలోనే భారతీయ జనతా పార్టీ మద్దతు పలికింది. పంచాయితీల నిధులను స్వాహా చేస్తే గ్రామాలు ఎలా అభివృద్ధి చెందుతాయని భారతీయ జనతా పార్టీ ఇప్పటికే గళం విప్పింది. ఇదే విషయం పై భారతీయ జనతా పార్టి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి రాష్ట్ర స్థాయిలో నాలుగు జోన్ లలో నిర్వహించిన బీజేపీ జోనల్ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి పై పోరుబాట పట్టాలని పిలుపునిచ్చారు. గాంధీ మహాత్ముడు కలలుకన్న గ్రామ స్వరాజ్యం రావాలని కేంద్రం నేరుగా గ్రామ పంచాయితీలకు నిధులు విడుదల చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులకు మోకాలొడ్డుతోందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి వ్యాఖ్యానించారు.

# చిత్తూరు పోలీసుల తీరు అమానుషం



**తనపై హత్యను అడ్డుకోకుండా హత్యానేరమా**
**వరుస దాడులపై సిబిఐ విచారణ జరగాలి**
**టిడిపి అధినేత చంద్రబాబు డిమాండ్**

విజయనగరం,ఆగస్ట9: తనపైన హత్య యత్నం చేసిన వారిని వదిలి, రివర్స్‌లో తనపైనే హత్యాయత్నం కేసు పెట్టారని టీడీపీ అధినేత చంద్రబాబు తనపై పోలీసులపై మండిపడ్డారు. హత్యాయత్నం కేసు పెట్టడంపై కీలక వ్యాఖ్యలు చేశారు. సైకో ముఖ్యమంత్రి ఆదేశాలతో అంగళ్లలో విధ్వంసం సృష్టించారన్నారు. అంగళ్లులో విధ్వంసం జరగబోతుందని పోలీసులకు ముందస్తు సమాచారం ఉందన్నారు. తనను హత్య చేయాలనే వైసీపీ గూండాలు వచ్చారన్నారు. కమెండోలు పలుసార్లు తన ప్రాణాలు కాపాడారన్నారు. పుంగనూరులో వైసీపీ నాయకులు, కార్యకర్తలు రోడ్ల మీదకు రావలసిన అవసరమేంటని ప్రశ్నించారు. దాడులపై సీబీఐతో విచారణ జరగాలన్నారు. చిత్తూరు ఎస్పీది అమానుష వైఖరని అన్నారు. అంగళ్ల ఘటనకు సంబంధించి వైసీపీ అరాచకాలతో పాటు పోలీసులు వ్యవహరించిన తీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చంద్రబాబు వివరించారు. తనపై చాలా సార్లు హత్యాయత్నం చేయాలని ఎ÷-లాన్ చేశారన్నారు. రోడ్డు పైకి ఆ రోజు ఉదయం వైసీపీ వాళ్లు వస్తే ఎందుకు యాక్షన్ తీసుకోలేదని చంద్రబాబు వివరించారు. తనపై హత్యాయత్నం జరిగింది కాబట్టి వెంటనే సీబీఐ విచారణ జరగాలన్నారు. తనపై అనేకసార్లు ఈ విధంగా దాడులకు పాలడుతున్నారు కాబట్టి ఎవరూ తనను చంపడానికి ప్లాన్ చేస్తున్నారో సీబీఐ విచారణలో తేలాలన్నారు. తనపై ఎన్ఎస్‌జీ, మీడియా, ప్రజల సాక్షిగా జరిగిన దాడిపై సీబీఐ విచారణ జరగాలని చంద్రబాబు పేర్కొన్నారు. తనపై అనేక సార్లు ఈ విధంగా దాడులకు పాలడుతున్నారు కాబట్టి ఎవరు తనను చంపడానికి ప్లాన్ చేస్తున్నారో సీబీఐ విచారణలో తేలాలన్నారు. తనపై చాలా సార్లు దాడికి యత్నించారన్నారు. తెలుగుదేశం శ్రేణులు రొడ్డెక్కకుండా ముందస్తు అరెస్టులు చేసే పోలీసులు, అంగళ్లలో వైసీపీ శ్రేణుల్ని ఎందుకు నియంత్రించలేదని చంద్రబాబు ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యంగా పుంగనూరు విధ్వంసక ఘటనలో టీడీపీ నేతలను అరెస్ట్ చేయడంపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్పందించారు. ప్రశ్నించిన టీడీపీ నేతలపై కుట్రలు, దాడులు, అక్రమ కేసులు పెట్టడం పక్కన పెట్టి.. ఆయన అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ సాగునీటి రంగానికి సీఎం జగన్ మోహన్ రెడ్డి తీరని అన్యాయం చేశారని అన్నారు. తన స్వార్థం, పగ కోసం మాత్రమే సీఎం జగన్ ఆలోచిస్తారని.. రాష్ట్రాభివృద్ధి గురించి మాత్రం అస్సలే ఆలోచించరని ఆరోపించారు. ముఖ్యమంత్రి ఇలా ఆలోచించడం వల్లే ఈరోజు రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులన్నీ పడకేశాయని పేర్కొన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాలుగు ఏళ్లలో ఒక్క ప్రాజెక్టు నిర్మాణం కూడా పూర్తి చేయలేదని అన్నారు. రాష్ట్రంలోని ఒక్క ఎకరాకు కూడా సాగునీటి వసతి కల్పించలేదని విమర్శించారు.

# జగన్ పతనాన్ని ఇక ఎవరూ అడ్డుకోలేరు

**చంద్రబాబుపై హత్యాయత్నం కేసు దారుణం**
**మాజీమంత్రి కొల్లు రవీంద్ర మండిపాటు**

అమరావతి,అగస్టు9: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద హత్యాయత్నం కేసు బనాయించడంపై మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అరాచక పాలనకు నిదర్శనమే చంద్రబాబు మీద హత్యాయత్నం కేసు అని మండిపడ్డారు. కేసులు పెట్టి ఆపాలని చూస్తున్నారు. అంతకు రెట్టింపుతో వైసీపీ అవినీతి అక్రమాలు బయట పెడతామన్నారు. అవసరమైతే జైల్ భరో కార్యక్రమంతో జైళ్లలో తమ నిరసన తెలియజేస్తామని చెప్పారు. అవసరమైతే క్విట్ ఇండియా లాగా ఈ రాష్ట్రం నుంచి క్విట్ జగన్ కార్యక్రమం చెబుతామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబు పర్యటిస్తూ ప్రాజెక్టులపై ఈ ప్రభుత్వం చేస్తున్న అవినీతిని, అక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ప్రశ్నిస్తూ ముందుకెళుతుంటే ఈ వైసీపీ నాయకులకు మింగుడు పడలేదని ఆయన మండిపడ్డారు. ప్రాజెక్టుల గురించి నిజనిజాలు ప్రజలకు వివరిస్తున్నాడని అంగళ్లులో టీడీపీ అధినేతపైనే హత్యాయత్నం చేశారని.. తిరిగి ఆయనపై హత్యాయత్నం కేసు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి చేసింది వైసీపీ గుండాలని.. పక్కనుంచి చేయించింది పోలీసులు.. కానీ కేసులు మాత్రం చంద్రబాబు మీద అంటూ విరుచుకుపడ్డారు. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఎంత ప్రమాదకర పరిస్థితుల్లో ఉందో ఈ ఒక్క సంఘటన నిరూపిస్తుందన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఇంకా నీ పతనాన్ని ఎవరు ఆపలేరు.

# ఏటా చిత్తయిన టమాటా రైతులు

**ధరలతో అనూహ్యంగా లక్షాధికారులు**
**ధరలు పెరగడంతో ఆనందంలో రైతాంగం**

చిత్తూరు,ఆగస్ట్9: ఉమ్మడి చిత్తూరు జిల్లా పడమటి మండలాల్లో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన టమోటా రైతులు లాభాల్లో పడ్డారు. పంట ఎక్కువగా సాగు చేసి గిట్టుబాటు ధరలు దక్కడంతో లాభాలు పండించారు. గతంలో ఏటా పండించిన పంటలకు పతనమైన ధరలతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులకు ఇటీవలి ధరలు భారీగా లాఆలు తెచ్చి పెట్టాయి. గతంలో టమోటా ఇతర ఉద్యాన పంటలకు, పూలతోటల సాగుకు ఎకరాకు రూ. 5 నుంచి 15 వేల వరకూ ప్రభుత్వం ప్రోత్సాహకరంగా అందజేసేది. దీంతో పెట్టుబడులకు రైతులు తడుముకోవలసిన పని ఉండేది కాదు. అదే విధంగా టమోటా ధరలు కనిష్ట స్థాయికి పడిపోయినప్పుడు ప్రభుత్వం చొరవ తీసుకుని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి ధరల పతనాన్ని నియంత్రించేది. గత మూడేళ్లుగా ఆ పరిస్థితులు లేవు. ఏ పంట పెట్టాలన్నా రైతులు పెద్ద సాహసమే చేయాల్సి వచ్చేది. ఇక్కడ రైతులు కష్ట, నష్టాలను ఓర్చుకుంటూ ఏళ్లుగా టమోటా పంటనే సాగు చేస్తూ జీవనం సాగించారు. ఎకరా పొలం దగ్గర నుంచి పది ఎకరాల పొలం ఉన్న రైతు వరకు ఈ సీజన్‌లో ఎంతో కొంత పంట సాగు చేస్తేనే వారికి తృప్తి. అంతేకాక అధునాతన పంట విధానంతో జిల్లా, ఇతర ప్రాంతాల రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇప్పుడు లాభాలు లక్షల్లో ఆర్జిస్తున్నారు. ఇక తమకు ఢోకా లేదన్న రీతిలో ధీమాగా ఉన్నారు. పంట సాగు ప్రకృతి వైపరీత్యాలు, ధరలు పతనంతో కుదేలు చేసినా మంచి రోజులు రాకపోతాయా అన్న ఆశతో ఇంతకాలం ఎదురు చూశారు. నుంచి టమోటా ధరలు పుంజుకున్నాయి. జూన్‌లో ధరలు చుక్కలనంటాయి. కలకడ, గుర్రంకొండ మార్కెట్లలో కిలో రూ.వందకు చేరుకుంది. బహిరంగ మార్కెట్లలో వినియోగదారులు కిలో రూ. 150 నుంచి రూ. 175 వరకూ ధర పెట్టి కొనక తప్పలేదు. ఈ సీజన్‌లో ధైర్యం చేసి సాగు చేసిన కొంతమంది రైతులను లక్షాధికారులను చేసింది. ధరలు ఆశాజనకంగా ఉండటంతో అప్పటి వరకూ స్తబ్దుగా ఉన్న రైతులు టమోటా సాగుకు పూనుకున్నారు. దీంతో దిగుబడి ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన టమోటాలు మార్కెట్లను ముంచెత్తాయి.

# నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలి

కర్నూలు,ఆగస్ట్9: చెన్నై నుంచి సూరత్‌కు వెళ్లే ఆరు లైన్ల రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులను అధికారులు మోసం చేశారని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ ఆరోపించారు. భూములు కోల్పోతున్న రైతులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, వారితో మాట్లాడకుండా రైతుల ఖాతాల్లో తక్కువ పరిహారం జమ చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రెండు కోట్ల రూపాయాలు విలువ చేసే భూములకు కేవలం రూ. 12 లక్షల 50 వేలు ఇవ్వడం ఏమిటని, వెంటనే జిల్లా అధికార యంత్రాంగంజోక్యంచేసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

గురువారం 10-08-2023

## ఐక్యత అంటే తిట్టిపోయడమే కాదు..!

అవిశ్వాసం ముగిసిన తరవాత...పార్లమెంట్ సమావేశాలు ముగుస్తాయి. మళ్లీ యధావిధిగా మోడీ తన కార్యక్రమాలతో ముందుకు సాగుతారు. పార్లమెంటులో విపక్షాల ప్రశ్నలకు, ప్రస్తావనలకు కూడా సమాధానం రాకపోవచ్చు. ఎదురుదాడితో మోడీ సమాధానం చెబుతారని ఇప్పటికే సంకేతం ఇచ్చారు. లోక్‌సభలో ఇండియా కూటమి సభ్యులు ఎంతగా ఐక్యత ప్రదర్శించినా..మౌనముని మోడీ తన మనసులో నాటుకున్న భావజాలం నుంచి బయటపడకపోవచ్చు. ఇటీవల దేశవ్యాప్తంగా వానలు, వరదలు ముంచెత్తాయి. మణిపూర్ లో జాతుల ఘర్షణలు, హర్యానాలో విద్వేష జ్వాలలు ప్రజ్వరిల్లాయి. ఇప్పుడున్న విషమ పరిస్థితులలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ అంశాలపై దృష్టి సారించలేదు. చర్చించడానికి అవకాశం కూడా రాలేదు. ఇక ఉన్న కొద్దికాలంలో వస్తాయన్న ఆశకూడా లేదు. ఈ క్రమంలో ఇండియా కూటమి ఐక్యత మరింత బలపడితే తప్ప బిజెపి ప్రభుత్వంలో చలనం రాకపోవచ్చు. పార్లమెంట్ సమావేశాల్లో ఉభయ సభల్లోనూ ప్రతిపక్ష 'ఇండియా' కూటమిలో చేరిన ప్రతిపక్షాలన్నీ ఐక్యంగానే కనిపించడం ఒక కీలక పరిణామం. అయితే ఈ ఐక్యత ఇకముందు కూడా ఉంటుందా అన్నది కూడా ముఖ్యం. మణిపూర్ విషయం లోనూ, అవిశ్వాస తీర్మానం విషయంలోనూ విపక్షాలు సమైక్యంగానే వ్యవహరించాయి. ఇకపోతే సుప్రీం తీర్పుతో మళ్లీ లోక్‌సభలో అడుగు పెట్టిన రాహుల్ గాంధీ మణిపూర్ ఘటనపై బుధవారం లోక్‌సభ వేదికగా కాంగ్రెస్ పక్షాన గట్టిగానే మాట్లాడారు. మోడీని రావణుడితో పోల్చారు. ఇది ఓ రకంగా కాంగ్రెస్ శ్రేణుల్లో ఆత్మస్థయిర్యం నింపేదే. గుజరాత్ కోర్టు శిక్ష విధించడం ఆ వెంటనే రాహుల్‌పై లోక్‌సభలో అనర్హత వేటు పడడం, బంగళా ఖాళీ చేయించడం ద్వారా రాహుల్‌కు ప్రజల్లో కొంత సానుభూతి కల్పించాయి. భారత జోడో యాత్ర, ఆయనకు సూరత్ కోర్టు శిక్ష విధించడం రెండూ రాహుల్‌కు ప్రజల్లోనూ, ప్రతిపక్ష కూటమి లోనూ కొంత ఆమోదయోగ్యత కలిగిన నేతగా ఆదరణ దక్కింది. అయితే ఏం లాభం ..తను మాట్లాడింది మాట్లాడిన రాహుల్ ఆ తరవాత సభనుంచి వెళ్లి పోయారు. నిజంగా శ్రద్ద ఉంటే సభలోనే ఉండి సమస్యపై శ్రద్ద పెట్టాల్సిన రాహుల్ మంత్రి స్మృతి ఇరానీ తన ప్రసంగం ప్రారంభించగానే సభను వీడారు. ఇది నాయకుడి లక్షణం కాదు. బలపడడం అంటే కేవలం మోడీని తిట్టడమే కాదు. దేశంలో ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలపై పోరాడాలి. ఎంతగా అంటే మోడీ నోరు మెదిపేలా పోరాడాలి. ఈ తొమ్మిదేళ్ల మోడీ పాలనను గమనిస్తే.. దేశ రాజకీయాల తీరుతెన్నులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. మణిపూర్‌లో హింసాకాండపై ప్రధానమంత్రి నోరు విప్పకపోగా మంటల్లో మండుతున్న ఆ రాష్ట్రాన్ని సందర్శించలేదు. ఇది ఓ రకంగా మోడీకి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం ద్వారా ప్రతిపక్షాలు ఐక్యంగా ఉన్నాయని చెప్పుకున్నప్పటికీ ముఖ్యంగా తాము సంఘటితం అని చెప్పుకోగలగాలి. ఉమ్మడిగా ప్రభుత్వాన్ని ఎదుర్కొనే ప్రయత్నం చేయాలి. అది పార్లమెంటు బయటకూడా కనిపించాలి. ప్రజలకు విశ్వాసం కలిపించాలి. కేవలం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం వరకే సంఘటితం అయితే...ప్రజలు నమ్మరు. తమ ఐక్యతను ప్రదర్శించేందుకు కేవలం సమావేశాలు..విమర్శలతో సరిపెడితే చాలదు. ఇదే సమయంలో ఢిల్లీలో పరిపాలనా సర్వీసులను కేంద్రం హస్తగతం చేసుకునేందుకు ఉద్దేశించిన బిల్లు పాసయ్యింది. ఇది ఓ రకంగా పట్టణాలపై పెత్తనానికి సహకరించే బిల్లుగా చూడాలి. ఈ విషయంలో ప్రభుత్వ నిర్ణయాన్ని గట్టిగా ఎదుర్కోవడంలో విపక్షం విఫలం అయ్యింది. ఈ క్రమంలో భవిష్యత్‌లో రాజకీయ సమీకరణలు ఏ విధంగా ఉండబోతున్నాయన్నది ఇప్పుడు దేశంలో పెద్ద చర్చగా మారింది. విపక్షాలు మోడీని నిలువరిస్తాయా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఆయా పార్టీలు అనుసరించిన వైఖరిని బట్టి ఇది అర్థం అవుతుంది. ఇకపోతే త్వరలోనే పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగ బోతున్నాయి. అన్ని ప్రాంతాల్లో ఐక్యంగా పోరాడేలా విపక్షాలు కార్యాచరణ రూపొందించుకోవాలి. ప్రజామోద యోగ్యమైన అంశాలతో ప్రజల ముందుకు వెళ్లాలి. ప్రజాక్షేత్రంలోనే తమ బలాబలాలను తేల్చుకునేందుకు సిద్ధం కావల్సి ఉన్నది. దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను పట్టుకుని ప్రజల ముందుకు వెళ్లాలి. కారణంగానే కావచ్చు...ప్రధాని మోడీ కూడా ప్రతిపక్షాల ఐక్యతపై తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. పార్లమెంట్ సమావేశాల తర్వాత ప్రతిపక్షాలను ఎదుర్కోవడానికి మోడీ మరిన్ని ఎత్తులు వేయవచ్చు.ఈ క్రమంలోనే దేశంలో కాంగ్రెస్‌తో నిమిత్తం లేని, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న శక్తులను పరోక్షంగా ప్రధాని మోడీ ప్రోత్సహిస్తూనే ఉన్నారు. తెలంగాణలో కెసిఆర్, ఎపిలో జగన్ ఈ జాబితాలో ఉన్నారు. ఒడిషాలో బిజూ జనతాదళ్ కూడా ఈ జాబితాలో ఉంది. ఇకపోతే పరిస్థితులు బిజెపికి అంతగా అనుకూలంగా లేవు. అందుకు హిమాచల్, కర్నాటక ఫలితాలే ప్రబల నిదర్శనం. అలాగే 2019తో పోలిస్తే 2024 ఎన్నికలు కూడా బిజెపికి అంత ఈజీ కాకపోవచ్చు. ఇదంతా మోడీ నియంతృత్వ విధానాలే కారణంగా చెప్పుకోవాలి. ఆదానీ, అంబానీలను మోస్తూ..బ్యాంకులకు రుణాలు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన వారి విషయంలో ఏమీ చేయక పోవడం కూడా కారణం కావచ్చు. 2024 ఎన్నికల్లో బీజేపీకి మెజారిటీ రాకపోతే మోడీని బిజెపి ఆదరిస్తుందా అన్నది కూడా అనుమానమే. ఈ కారణంగానే ఏకమవుతున్న విపక్షాలు ఎంతగా సంఘటితంగా ఉంటాయన్నది కూడా ముఖ్యం. ఎందుకంటే విపక్షాల ఐక్యత అనగానే ప్రధాని ఎవరన్న ప్రశ్న ముందుగా వస్తుంది. ఇకపోతే పార్లమెంట్ సమావేశాల్లో మోదీ ప్రభుత్వాన్ని మణిపూర్ విషయంలోనో,ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లు విషయంలోనే ఆత్మరక్షణలో పడవేసినంత మాత్రాన మోడీని ఢీకొట్టినట్లుగా భావించరాదు. రాహుల్ బుధవారం మోడీని రావణుడితో పోల్చారు. మణిపూర్‌ను దేశంలో అంతర్భాగంగా గుర్తించడం లేదని అన్నారు. మోడీ ఎందుకు మణిపూర్ వెళ్లలేదో విమర్శించారు. ఇంతవరకు బాగానే ఉన్నా రాహుల్ కూడా తన సత్తాను చాటుకునే అవకాశం లేకుండా చేసుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవిని వదులుకుని పార్టీని నడపలేని నేతగా అశక్తతను చాటుకున్నారు. ఇవన్నీ పరిగణనలోకి తీసుకుని మోడీ దాడి వుంటుంది.

# ప్రతి ఒక్కరూ సొంతింటి కలను సాకారం చేసుకోవాలి

**14.39 ఎకరాల్లో జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ ఏర్పాటు**



ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 08 విభారె న్యూస్:- ప్రతి ఒక్కరూ సుందింటికలను సాకారం చేసుకోవాలనే ఉద్దేశంతో మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని మధ్యతరగతి కుటుంబీకులు, ప్రభుత్వ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గంగుల నాని అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ ప్రారంభోత్సవ మహోత్సవం లో ఎమ్మెల్యే పాల్గొని లేఅవుట్ బ్రౌచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సొంతింటి కలను సాకారం చేసుకోవాలనే మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని తక్కువ ధరలకే ఇంటి స్థలాన్ని కేటాయించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో 14.39 ఎకరాల విస్తీర్ణంలో జగనన్న స్మార్ట్ టౌన్షిప్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్క మధ్యతరగతి కుటుంబాలు, ప్రభుత్వ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, ఆళ్లగడ్డ పట్టణ వైకాపా కన్వీనర్, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ గోపవరం నరసింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, తాసిల్దార్ హరినాథ్ రావు, ఎంపీడీవో మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంసాగర్‌లో ఏటేటా ఇసుక మేటలు

**తగ్గుతున్న నీటి నిల్వ సామర్థ్యం**
**చర్యలు తీసుకోవాలంటున్న నిపుణులు**

నిజామాబాద్, ఆగస్ట్ 9: శ్రీరాంసాగర్‌లో ఏటేటా వరదల కారణంగా ఇసుక మేటలు పెరుగుతున్నాయని, ,పూడిక కారణంగా నిల్వ సామర్థ్యం తగ్గుతోందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ పూడిక సమస్యలపై నిపుణులు నివేదించినా, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా సమస్యకు పరిష్కారం దక్కడం లేదు. చెరువుల్లో పూడిక తీసామని చెప్పుకుంటున్న అధికార బిఆర్ఎస్ ఇలాంటి సీరియస్ సమస్యలపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాడి సంవత్సరాలు గడుస్తున్నా.. ఇప్పటికీ చర్యలను చేపట్టక పోవడం గమనార్హం. రైతులకు 1983లో ప్రాజెక్టు అందు బాటులోకి వచ్చిన సమయంలో 112 టీఎంసీలు ఉన్న నీటి నిల్వ సామర్థ్యం.. 2010 వచ్చే వరకు 90 టీఎంసీలకు పడి పోయింది. వరదనీటి ద్వారా మట్టి, ఇసుక వచ్చి చేరడం వల్ల ఎస్సారెస్పీ సామర్థ్యం మరింత తగ్గిందని ఇంజనీరింగ్ నిపుణులు అంచనా వేశారు. అంతేకాకుండా ఉమ్మడి రాష్ట్రం హయాంలో 2014లో రాష్ట్ర ఇంజనీరింగ్ పరిశోధన సంస్థ అధికారులు ఎస్సారెస్పీలో 15 రోజుల పాటు సర్వే చేశారు. పోచంపాడు నుంచి బాబ్లీ వరకు పడవలలో ప్రాజెక్టు అంతా తిరుగుతూ హైడ్రోపోనిక్స్ విధానంలో సర్వే నిర్వహించారు. ప్రాజెక్టులోని అన్ని ప్రాంతాలు తిరిగి వివరాలు సేకరించారు. పూర్తి నివేదికను ప్రభుత్వానికి అందించారు. రాష్ట్ర ఇంజనీరింగ్ పరిశోధన సంస్థ వారు నిర్వహించిన సర్వే ప్రకారం ప్రస్తుతం ప్రాజెక్టులో 80.10 టీఎంసీల నీళ్లే నిలువ ఉంటున్నాయని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీనిని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ నివేదిక ప్రకారం గెజిట్ విడుదల చేయాలని ఇంజనీరింగ్ నిపుణులు నివేదికలో కోరారు. కాగా, అప్పుడే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడటంతో ఈ నివేదికను పట్టించుకోలేదు. ఇప్పటికీ అమలు చేయలేదు. వారి సర్వే ప్రకారం ప్రతీ సంవత్సరం భారీగా మట్టి, ఇసుక వచ్చి చేరుతోంది. దీని వల్ల ప్రతి యేటా ఒక టీఎంసీ వరకు సామర్థ్యం తగ్గుతోందని వారు అంచనా వేశారు. ఇలాగే ఇసుక, మట్టి కొన్నేళ్ల పాటు వస్తే నీటి నిల్వ సామర్థ్యం భారీగా తగ్గుతుందని వారు స్పష్టం చేశారు. ఇది ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టు రైతుల పంటపొలాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని నివేదికలో పేర్కొన్నారు. ఈ మట్టి, ఇసుక రాకను మొదటనే అరికట్టాలని వారి నివేదిక ద్వారా కోరారు. ప్రాజెక్టు ఎగువన గోదావరిలో వనాలు పెంచాలని, చిన్న, చిన్న చెక్‌డ్యాంలను నిర్మించాలని వారు సూచించారు. గోదావరి నదిలో చెట్లను పెంచుతే ఇసుక, మట్టి ప్రాజెక్టు వరకు రాకుండా ఆగుతుందని వారి నివేదికలో సూచించారు. ఇప్పటి వరకు మాత్రం ప్రభుత్వం ఆ నివేదికను పట్టించు కోలేదు. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్య వివరాలను మార్చలేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టను గోదావరి పై 112 టీఎంసీల సామర్థ్యంలో నిర్మించారు. ఈ ప్రాజెక్టను 1983లో జాతికి అంకితం చేశారు. అప్పటి నుంచి ప్రాజెక్ట ద్వారా ఆయకట్టకు సాగునీటిని అందిస్తున్నారు. ప్రాజెక్టు ప్రారంభించినప్పటి నుంచి ఏడు సార్లు మినహా, మిగతా అన్ని సార్లు గేట్లను ఎత్తి వరద నీటినిను గోదావరి నదిలోకి వదిలారు. ప్రతియేడు ప్రాజెక్టుకు భారీగానే వరద వస్తుంది. గోదావరి, మంజీరా, హరిదా నదులతో పాటు వాగుల ద్వారా ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్ట నుంచి కాకతీయ, లక్ష్మి, సరస్వతీ కాలువల ద్వారా ఆయకట్టుకు సాగు నీరు అందిస్తున్నారు. ప్రాజెక్టుపై ఆధారపడి గుత్ప, అలీసాగర్‌తో పాటు ఇతర ఎత్తిపోతల పథకాలకు కూడా సాగునీరు అందిస్తున్నారు. ప్రాజెక్టును నిర్మించిన సమయంలో నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని ఆయకట్టుకు సాగునీరు అందించాలని నిర్ణయించారు. ఇందుకోసం సాగునీటి కాలువల నిర్మాణం చేపట్టారు. ఇప్పటికీ 90 టీఎంసీల నీళ్లు ఉన్నట్లే నివేదికలు ఇస్తున్నారు. వరద ద్వారా వచ్చే మట్టి, ఇసుక నియంత్రణకు చర్యలు తీసుకోలేదు. ప్రాజెక్టు అధికారులు మాత్రం ఇంజనీరింగ్ పరిశోధన సంస్థ సర్వే చేసింది వాస్తవమేనని తెలిపారు. దానిపై నిర్ణయం తీసుకోవాల్సింది

# ప్లాస్టిక్ నియంత్రణలో చర్యలు విఫలం

**చూసీచూడనట్లుగా అధికారులు**

నిజామాబాద్,ఆగస్ట్9 ప్లాస్టిక్ నియంత్రణపై చర్యలు కనిపించడం లేదు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా ఇక్కడ మాత్రం ప్లాస్టిక్ నియంత్రణ అమలు కావడం లేదు. పూర్తిగా ప్లాస్టిక్‌ను నియంత్రించాలని, ప్లాస్టిక్‌ను విక్రయించినా, వాడినా జరిమానాలతో పాటు జైలు శిక్షలు విధించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా క్షేత్రస్థాయిలో మాత్రం జాడ లేకుండా పోయింది.పురపాలికల్లో మాత్రం అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇంత జరుగుతున్నా బల్దియా అధికారులు మాత్రం ఎ÷-లాస్టిక్‌ను నియంత్రించడంలో విఫలం కావడంపై పలు అనుమానాలకు దారి తీస్తున్నాయి. ఉన్న సిబ్బంది మాత్రం తమకేమి ఆదేశాలు రాలేవని, నియంత్రణలో తాము చర్యలు తీసుకోవడం లేదని కొంత మంది అధికారులు చెప్పడం గమనార్హం. బల్దియాలో జోరుగా ప్లాస్టిక్ విక్రయాలు, వాడకాలు జరుగుతున్నా అధికారులు ప్రజాప్రతినిధులు మాత్రం పట్టింపులేనట్లే వ్యవహరిస్తున్నారు. ఆదేశాలు వచ్చిన వెంటనే తూతూమంత్రంగా బల్దియా కార్యాలయాల్లో అధికారులు వ్యాపారులతో సమావేశాలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు.వ్యాపారులపై, ఏజెన్సీలపై జరిమానాలు కాని విధించిన దాఖలాలు లేవు. ఇప్పటికీ ఇంకా బాన్సువాడలో టిఫిన్ సెంటర్లు, కిరాణా దుకాణాలు, మెడికల్ షాపులు తదితర అన్ని వ్యాపార సముదాయాల్లో జోరుగా ప్లాస్టిక్ విక్రయాలు, వాడకాలు జరుగుతున్నా బల్దియా అధికారులు మాత్రం చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. వేరే ప్రాంతాల్లో ప్లాస్టిక్ నియంత్రణ కట్టుదిట్టం చేసినా ఇక్కడ మాత్రం అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇటు ప్లాస్టిక్ నియంత్రణ చేపట్టాలని జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నా దాడులు చేసినా సంఘటనలు లేవు. దీంతో ప్లాస్టిక్ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.

# ప్రతిపక్ష పార్టీ నేతలపై కేసులు నమోదు చేయడం దుర్మార్గమైన చర్య

**ఎవి. సుబ్బారెడ్డి**



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 09 విభారె న్యూస్ :- తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ సీఎం రాష్ట్ర ప్రతిపక్ష పార్టీ నాయకులు నారా చంద్రబాబు నాయుడు మరియు దేవినేనిఉమా మరియు అమర్నాథ్ రెడ్డి లపై వైసీపీ ప్రభుత్వం తప్పుడు కేసు నమోదు చేయడం దుర్మార్గమైన చర్యంగా సీనియర్ టిడిపి నాయకుడు ఏవి సుబ్బారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత జల ప్రాజెక్టుల్లో జరిగిన విధ్వంసం పై యుద్ధభేరి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుండగా చిత్తూరు జిల్లా పుంగనూరు లో వైసీపీ రౌడీలు టిడిపి కార్యకర్తలపై దాడి చేసి విధ్వంసం సృష్టించి ప్రభుత్వమే ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు పై హత్యాయత్నం, కుట్ర కేసు నమోదు చేయడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి అరాచక ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని పేర్కొన్నారు.

# ఘనంగా మహేష్ బాబు జన్మదిన వేడుకలు



.ఎమ్మిగనూరు టౌన్ ఆగస్టు 9 విభారె న్యూస్:-హీరో మహేష్ బాబు 48వ జన్మ దినాన్ని ఆయన అభిమానులు శివ థియేటర్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్స్ మహేష్ బాబు ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షుడు వాహబ్ మాట్లాడుతూ అటు సినీ రంగంలో ఇటు సేవా రంగంలోనూ పేరు ప్రఖ్యాతలు సాధించారన్నారు. శివ థియేటర్ యజమాని వంశీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా వాహబ్ మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాలలో మహేష్ బాబు ముందు ఉంటారని, తెలుగు రాష్ట్రాలలో రెండు గ్రామాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేశారన్నారు ఎందరో చిన్నారులకు గుండె ఆపరేషన్లకు తన సహాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు ఆనంద్, శ్రీనివాసులు, మధు,గిరి తదితరులు పాల్గొన్నారు.

# సయ్యద్ భాష కుటుంబానికి ఆర్థిక సాయం



ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 08 విభారె న్యూస్ :- గడేకారి పనికి వెళ్లి ప్రమాదవశాత్తు ప్రమాదవశాత్తు కిందపడి చికిత్స పొందుతూ మృతి చెందిన సయ్యద్ భాష కుటుంబానికి ఆళ్లగడ్డ బిజెపి ఇంచార్జ్ భూమా కిషోర్ రెడ్డి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆళ్లగడ్డ మండలం జి జంబులదిన్నెకు సయ్యద్ భాష గడేకరి పనికి వెళ్లి ప్రమాదవశాస్తూ కిందపడి గవర్నమెంట్ హాస్పిటల్ చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న భూమా కిషోర్ రెడ్డి ఆళ్లగడ్డ గవర్నమెంట్ హాస్పిటల్ వెళ్ళి అతని పార్థివ దేహానికీ నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

# ధరలతో సామాన్యులపై భారం: కాంగ్రెస్

వనపర్తి,ఆగస్ట్9 :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలపై ఆర్థిక భారం మోపడమే పనిగా పెట్టుకున్నాయని కాంగ్రెస్ పార్టీ పట్టణ నేతలు విమర్శించారు. పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఆందోళనలను కొనసాగిస్తామని అన్నారు. ధరలను నియంత్రించాల్సిన ప్రభుత్వాలే విపరీతంగా పెంచుకుంటూ పోతున్నాయని ఎద్దేవా చేశారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం తాము ఏమి తక్కువ కాదన్నట్లు బస్ ఛార్జీలు, కరెంట్ ఛార్జీల మోతతో జనాల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరలు పెంచి, సామాన్యులపై భారం మోపుతున్న ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, సీఎం కేసీఆర్‌లను సాగనంపాలని కాంగ్రెస్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర సరుకుల ధరలతో పాటు గ్యాస్, పెట్రోల్, డీజిల్, కరెంటు, బస్సు చార్జీలను పెంచి పేదలను దోచుకుంటున్నాయని విమర్శించారు.

## ఏపీలో భారీగా పెరిగిన ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం

నెల్లూరు, ఆగస్టు 9, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంలో ఆంధ్రప్రదేశ్ దూసుకుపోతోంది. ఏపీ ఇప్పటివరకు 296 ఎలక్ట్రిక్ కార్లను, 100 ఎలక్ట్రిక్ బస్సులను ప్రధాన మార్గాల్లో నడుపుతోంది. అంతేకాకుండా 255 ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేసింది. వాహనాలను ప్రోత్సహిస్తూ మరో 90 స్టేషన్‌లను ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. భవిష్యత్తులో ఛార్జింగ్ పాయింట్ల ఏర్పాటు కోసం రాష్ట్రం చాలా ప్రాంతాలను కూడా గుర్తించింది. ఇది ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్య పెంచడానికి ఉపయోగపడుతుంది. ఎనర్జీ ఎఫిసియంట్ సర్వీసెస్ లిమిటెడ్ సీఈవో విశాల్ కపూర్ ఇటీవల గోవాలో నిర్వహించిన ఉ20 సమ్మిట్ సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈవీ మార్పుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆసక్తి ఉన్న వాళ్లు ఏపీకి తరలి రావాలని సూచించారు. సీఈఎస్ఎల్ భారతదేశంలో ఈవీ విప్లవాన్ని ప్రోత్సహిస్తుందని, చమురుపై ఆధారపడడం తగ్గిస్తుందని, అధిక ఇంధన భద్రత, తక్కువ ఉద్గారాలు, మెరుగైన గాలి నాణ్యత వంటి ప్రయోజనాలను అందిస్తుందని విశాల్ కపూర్ తెలిపారు. పనులు సులభంగా చేసుకునేలా ఇంధన పునర్వినియోగం అయ్యేలా పని చేస్తుందన్నారు. ఆర్థిక వృద్ధి, ఉద్యోగ అవకాశాలను స్థానికంగా తయారీ, నూతన ఆవిష్కరణలు ప్రేరేపిస్తాయని విశాల్ కపూర్ తెలిపారు. విశాల్ కపూర్ వివరాల మేరకు.. కన్వెర్జెన్స్ ఎనర్జీస్ సర్వీస్ లిమిటెడ్ గ్రాస్ కాస్ట్ కాంట్రాక్టింగ్ మోడల్ (ప్రొక్యూర్‌మెంట్‌ను) క్రమబద్ధీకరిస్తుంది. ఆర్థిక వ్యవస్థలను అన్‌లాక్ చేస్తుంది. కార్యాచరణ ఖర్చులను తగ్గిస్తుంది. వివరాల ప్రకారం ఎలక్ట్రిక్ వాహనాల రేట్లు డీజిల్ వాహనాలతో పోలిస్తే 31%, సీఎన్జీ వాహనాల కంటే 18% తక్కువ. ఈఈఎస్ఎల్ సీనియర్ సలహాదారు చంద్ర శేఖర రెడ్డి మాట్లాడుతూ.. ఎలక్ట్రిక్ మొబిలిటీకి ఆంధ్రప్రదేశ్ ప్రోయాక్టివ్ విధానం అనుసరిస్తోందన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలను ఉపయోగిస్తూ పర్యావరణ పరిరక్షణకు తమ ప్రభుత్వం సహకారాన్ని అందిస్తుందన్నారు. ఇన్వెంటివ్ ఇనిషియేటివ్స్, మౌలిక సదుపాయాల కల్పన, ఎలక్ట్రిక్ వాహనాల ప్రోత్సహించడంలో ఆంధ్రప్రదేశ్ నిబద్ధతతో ఉందన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేలా ఢిల్లీ, బెంగళూరు రాయితీ

ఒప్పందాలపై సంతకం చేశాయి. 150కి పైగా ఎలక్ట్రిక్ బస్సులు ఇప్పటికే ఢిల్లీ వీధులను తిరుగుతున్నాయి. ఇది స్పష్టమైన మార్పును సూచిస్తుంది. 2030 నాటికి దేశవ్యాప్తంగా దాదాపు 50,000 ఎలక్ట్రిక్ బస్సులను నడిపేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు.

ఇందులో భాగంగా ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీస్ లిమిటెడ్ అనుబంధ సంస్థ కన్వర్జెన్స్ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ , జాతీయ ఎలక్ట్రిక్ బస్ ప్రోగ్రామ్ ద్వారా భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహన విప్లవాన్ని ప్రోత్సహిస్తోంది. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడం, తయారు చేయడం దీని ప్రధాన లక్ష్యం. ప్రధాన నగరాల్లో ఎలక్ట్రిక్ బస్సులను విస్తృతంగా నడిపేలా చర్యలు తీసుకుంటుంది. ఇందులో చేరాలని సీఈఎస్ఎల్ మహానగరాలను ఆహ్వానించింది. సూరత్, హైదరాబాద్, బెంగళూరు, కోల్‌కతా, ఢిల్లీ మొదలైన ప్రధాన నగరాల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. 5,450 ఎలక్ట్రిక్ బస్సులతో నగరాలు గ్రీన్ సిటీలుగా మారనున్నాయి.

# చిరు ప్రకటనలతో ప్రకంపనలు....

విజయవాడ, ఆగస్టు 9, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై చిరంజీవి చేసిన వ్యాఖ్యలు రాజకీయచర్చకు దారితీశాయి. ఇప్పటివరకూ జనసేన పార్టీ గురించి గానీ పవన్ కళ్యాణ్ గురించి గానీ పెద్దగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు చిరంజీవి. ఏపీ ప్రభుత్వం సినిమా టిక్కెట్ ధరల పెంపు సమయంలో కూడా సినీపరిశ్రమ పెద్దగా అమరావతి వచ్చిన చిరంజీవి? ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తో ఎంతో ఆప్యాయంగా మాట్లాడారు. ఆ తర్వాత కూడా ఒకసారి సీఎం జగన్ తో భేటీ అయ్యారు మెగాస్టార్. పవన్ విషయంలో జోక్యం చేసుకోకపోవడం,సీఎం జగన్ తో భేటీలతో ఏపీ ప్రభుత్వానికి చిరంజీవి దగ్గరగా ఉన్నారనే చర్చ అప్పట్లో జోరుగా సాగింది. ఒకవైపు పవన్ కళ్యాణ్ ఏపీ ప్రభుత్వం పై,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేసినా?అటు పవన్ పై మంత్రులు, వైసీపీ నేతలు మాటల దాడి చేసినా ఏ మాత్రం తనకు పట్టదన్నట్లు వ్యవహరించారు చిరంజీవి. జనసేన పార్టీతో నాగబాబు మాత్రమే ఉన్నారని?చిరంజీవి రాజకీయంగా దూరంగా ఉన్నారని అందరూ భావించారు. తమ్ముడు పవన్ కళ్యాణ్ వ్యవహారంలో ఆచితూచి అడుగులు వేస్తున్న చిరంజీవి?ఒక్కసారిగా ఏపీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేసి మాట్లాడటం పెద్ద చర్చగా మారింది. మళ్లీ చిరంజీవి తన తమ్ముడు పవన్ కు దగ్గరయ్యారా? జనసేనకు చిరంజీవి మద్దతు ఉంటుందా అని రాజకీయవర్గాల్లో చర్చ ఊపందుకుంది.చిరు కామెంట్స్ తో మారుతున్న రాజకీయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై ఉన్నట్టుండి చిరంజీవి ఎందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేసారనేది సస్పెన్స్ గా మారింది. పిచ్చుకపై బ్రహ్మాస్త్రం అన్నట్లు సినిమా పరిశ్రమపై ఏపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని చిరంజీవి వ్యాఖ్యానించారు. అంతే కాదు ప్రత్యేక హోదా తీసుకురండి, రోడ్లను బాగుచేయండి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు చిరంజీవి. వాల్తేర్ వీరయ్య సినిమా 200 రోజుల వేడుకలో చిరంజీవి చేసిన వ్యాఖ్యలతో ఏపీలో రాజకీయం మారుతుందని చర్చ జరుగుతోంది. బ్రో సినిమా వివాదంతో పవన్ కళ్యాణ్ రెన్యూమరేషన్ అంశం తెరపైకి వచ్చింది. తనను సినిమాలో కించరిచేలా చూపించారంటూ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. సినిమా ఖర్చులు,హీరో పవన్ కళ్యాణ్ రెన్యూమరేషన్ బయటపెట్టాలని డిమాండ్ చేసారు. పవన్ కు చంద్రబాబు దగ్గర నుంచి వచ్చిన బ్లాక్ మనీని సినిమా రూపంలో వైట్ మనీగా అందజేశారని నిర్మాత పైనా ఆరోపణలు చేశారు మంత్రి అంబటి రాంబాబు. పవన్ కళ్యాణ్ రోజుకు రెండుకోట్లు పారితోషికం తీసుకుని ఆయన బాగుపడ్డారని? సినిమాను కొన్న ఎగ్జిబిటర్లు మాత్రం నష్టపోయారని అంబటి రాంబాబు ఆరోపించారు. బ్రో సినిమాకు వ్యతిరేకంగా బ్రో అనే సినిమా తీస్తానని చేసిన వ్యాఖ్యలతో అంబటి రాంబాబు ? జనసేన మధ్య సినిమా రాజకీయం తీవ్ర స్థాయిలో నడిచింది. అలా మొదలైన రాజకీయం కాస్తా.. చిరంజీవి ఏపీ ప్రభుత్వంపై విమర్శలు చేసే వరకూ వెళ్ళింది.

చిరు చేసిన వ్యాఖ్యలతో ఇకపై జనసేనలో చిరంజీవి కీలక పాత్ర పోషిస్తారని టాక్ కూడా మొదలైంది.చిరంజీవి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలతో ఆయన పవన్ కళ్యాణ్ ని సమర్థించారని చర్చ జరుగుతుంది. అందుకే చిరంజీవిపై వైఎస్సార్సీపీ నేతలు తీవ్రంగా మండిపడ్డారు.అసలు చర్చ తన తమ్ముడు పవన్ కళ్యాణ్ తోనే స్టార్ట్ అయిందంటూ విమర్శలు గుప్పించారు నేతలు. అంతకు ముందు ఎప్పుడూ సినిమా పరిశ్రమపై రాజకీయ పార్టీల నేతలు ఎవరూ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని చెబుతున్నారు. బ్రో సినిమాలో మంత్రి అంబటి రాంబాబు క్యారెక్టర్ ను కావాలనే సృష్టించి రాజకీయం చేసారని వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు గిల్లితే రెండో వైపు కూడా గిల్లించుకోవలని అంటున్నారు. అసలు చిరంజీవి కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే ప్రత్యేక హోదా అంశాన్ని చట్టంలో పెట్టకుండా అన్యాయం చేశారని గుర్తు చేస్తున్నారు. అప్పుడు చిరంజీవి ఎక్కడున్నారని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. మొత్తానికి పవన్ కళ్యాణ్ కు మద్దతుగా చిరంజీవి నిలబడటం పై మొదటిసారి చిరంజీవిపై ఏపీ ప్రభుత్వం నుంచి విమర్శలు దాడి స్టార్ట్ అయింది. మరోవైపు చిరంజీవి జనసేన పార్టీలో చేరుతారా అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చివరికి ఏం జరుగుతుందో తెలియాలంటే ఇంకొన్ని రోజులు వేచి చూడాల్సిందే

# అర్థం కాని పొత్తులు...ఎవరి లెక్కలు వారివి

విజయవాడ, ఆగస్టు 9, ఆంధ్రప్రదేశ్‌లో సాధారణ ఎన్నికలకు ఎనిమిది నెలల ముందే ఎలక్షన్ హీట్ స్టార్ట్ అయిపోయింది. రాష్ట్రంలో రాజకీయాలు చూస్తే అప్పుడే ఎన్నికలు వచ్చేసాయా అనే వాతావరణం కనిపిస్తుంది. షెడ్యూల్ ప్రకారం లోక్ సభ ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు ఏప్రిల్ 2024లో జరగాల్సి ఉన్నాయి. రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు ఉండే అవకాశం ఉందని అధికార పార్టీ మినహా మిగిలిన పార్టీలు అంచనాలు వేస్తున్నాయి. అయితే తాము ముందుగా ఎన్నికలకు వెళ్లాల్సిన అవసరం లేదని అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పదేపదే చెప్పుకొస్తుంది.రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల వరకూ అందేలా ముందుకెళ్తున్నట్లు ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. ఇక వృద్ధాప్య పెన్షన్‌లు కూడా ఇచ్చిన హామీ ప్రకారం వచ్చే జనవరి నుంచి మూడు వేలకు పెంచాల్సి ఉందని చెబుతున్నారు. ఇలా అన్ని హామీలు మాట తప్పకుండా పూర్తిచేయాల్సి ఉంది కాబట్టి ముందస్తు ఊసే లేదని అంటున్నారు.ఇటీవల కూడా ప్రభుత్వం ముందస్తు ఎన్నికలకు వెళుతుందని పెద్ద ఎత్తున ప్రచారం జరిగితే స్వయంగా వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణా రెడ్డి తీవ్రంగా ఖండించారు.కానీ ముందస్తు లేకపోయినా 2024 కోసం ప్రధాన పార్టీలన్నీ ఇప్పటి నుంచే ప్రజల్లో ఉంటుండటంతో ఎన్నికల కోలాహలాన్ని తలపిస్తుంది.ఎన్నికల వేడిలో ఇప్పటి నుంచే అన్ని ప్రధాన పార్టీల అధ్యక్షులు తమ వ్యూహాలకు పదునుపెడుతున్నారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి త్వరలో విశాఖకు షిఫ్ట్ కానున్నారు. ఇప్పటికే సంక్షేమ పథకాల అమలును బహిరంగ వేదికల ద్వారా ప్రజల మధ్యే నిర్వహిస్తున్న సీఎం జగన్?ప్రతిపక్షాలకు గట్టి కౌంటర్ లు ఇస్తూ ముందుకు వెళ్తున్నారు.ఎన్నికల క్యాంపెయిన్ మాదిరిగా ప్రభుత్వం చేసిన మంచిని, ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు బహిరంగ సభలను వేదిక చేసుకుంటున్నారు ముఖ్యమంత్రి. ఇక పార్టీ ముఖ్య నేతలతో అధినేత సమావేశాలు నిర్వహిస్తుండగా సెకండ్ కేడర్ తో సజ్జల రామకృష్ణా రెడ్డి మీటింగ్ లు పెట్టి ఎన్నికలకు సమాయత్తం చేస్తున్నారు. ఓవైపు సీఎం జగన్?మరోవైపు సజ్జల ఎవరికి వారు పార్టీని, కేడర్‌ను పరుగులుపెట్టిస్తున్నారు.ఇక తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సైతం కొంతకాలంగా ప్రజల్లోనే ఉంటున్నారు. తనయుడు లోకేష్ యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్తుండగా చంద్రబాబు సైతం ఏదోఒక కార్యక్రమం ద్వారా జిల్లాల పర్యటనల్లో ఉన్నారు. గతంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పేరిట రోడ్ షోలు, బహిరంగ సభలతో ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ ప్రజల్లోకి వెళ్లారు.ఆ తర్వాత భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో సభలు నిర్వహించారు. తాజాగా సాగునీటి ప్రాజెక్ట్ ల సందర్శనతో ఎన్నికల హీట్ మరింత పెంచేశారు. చంద్రబాబు ప్రాజెక్ట్‌ల పర్యటనకు వెళ్లడం, ఆ తర్వాత పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లు ఇవ్వడం ద్వారా ప్రభుత్వం విఫలం అయిందంటూ ప్రజల్లోకి వెళ్తున్నారు. చంద్రబాబు వరుస పర్యటనలతో తెలుగుదేశం పార్టీ కేడర్ లో కూడా కొత్త ఊపు కనిపిస్తుంది. చంద్రబాబు విమర్శలకు వైసీపీ నేతలు కూడా కౌంటర్ లు ఇస్తుండటంతో ప్రాజెక్ట్ ల పర్యటనలు కాస్తా ఎన్నికల పర్యటనలుగా మారిపోయాయి.మరోవైపు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సైతం వారాహి యాత్రలతో పార్టీ నేతలు, కార్యకర్తలను ఎన్నికల మూడ్ లోకి తీసుకెళ్లిపోయారు. ఇప్పటికే రెండు విడతల యాత్ర పూర్తి చేసిన పవన్ కళ్యాణ్? ఆగస్ట్ 10 వ తేదీ నుంచి విశాఖపట్నం నుంచి మూడోవిడత ప్రారంభించనున్నారు. ఓవైపు వారాహి టూర్ మధ్యలో పార్టీ నేతలతో సమావేశాలు, జాయినింగ్స్.. ఇలా జనసేనలో గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీ కార్యక్రమాలతో దూసుకెళ్తున్నారు. తాజా సభలు,సమావేశాలతో పూర్తిస్థాయిలో కేడర్ లో మార్పు కనిపిస్తుంది. బీజేపీ కూడా తన బలాన్ని సొంతంగా పెంచుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది.భారతీయ జనతాపార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలిగా

పురంధేశ్వరి బాధ్యతలు చేపట్టిన తర్వాత పార్టీని పరుగులు పెట్టిస్తున్నారు. త్వరలో ప్రజా సమస్యలపై ఒక్కొక్కటిగా ఆందోళన చేసేలా ప్లాన్ చేస్తున్నారు. ప్రజా ఉద్యమాలు, ప్రభుత్వంపై పోరాటాలతో బీజేపీ కేడర్ ను మళ్లీ యాక్టివ్ చేసే పనిలో ఉన్నారు పురంధేశ్వరి. గత ఎన్నికల్లో వచ్చిన ఓటింగ్ పర్సంటేజిని భారీగా పెంచుకునేలా యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నారు. కమలానికి కొత్త దళపతి రాకతో పార్టీ శ్రేణుల్లో ఎలక్షన్ మూడ్ కనబడుతుంది.ఆంధ్రప్రదేశ్ లో 2024 ఎన్నికలు గతానికంటే భిన్నంగా జరిగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. గత ఎన్నికల్లో రికార్డు స్థాయిలో మెజారిటీ సాధించడంతో వైఎస్సార్ సీపీని ఢీకొట్టడం ఇతర పార్టీలకు అంత సులువు కాదు. దీంతో వైసీపీని గద్దె దించేందుకు పొత్తులు తప్పనిసరని జనసేన, తెలుగుదేశం పార్టీలు చెబుతున్నాయి. ప్రస్తుతం బీజేపీ–జనసేన పొత్తు ఉన్నప్పటికీ రెండు పార్టీలు కలిసి ఎలాంటి పోరాటాలు చేయడం లేదు. అయితే పొత్తుల సంగతి ఎలా ఉన్నప్పటికీ ఎవరికి వారు సొంతంగా వారి బలాన్ని పెంచుకునే ప్రయత్నాల్లో ఉన్నాయి. దీనికోసం వీలైనంత ఎక్కువగా ప్రజల్లోనే ఉండేలా అన్ని పార్టీలు నిర్ణయించాయి. వైసీపీ మాత్రం తాము సింగిల్ గానే వెళ్తామని ఇప్పటికే క్లారిటీ ఇచ్చేసింది. కానీ బీజేపీ, టీడీపీ, జనసేనలు మాత్రం పొత్తుల విషయంలో ఎన్నికల సమయం వరకూ వేచి చూసే ధోరణిలో ఉన్నాయి. మరి మూడు పార్టీలు కలిసి పోటీ చేస్తాయా?? లేక ఏయే పార్టీలు కలిసి వెళ్తాయనేది ఇప్పుడే అవసరం లేదంటున్నారు ఆయా పార్టీల నేతలు

# లావు ప్రసంగంపై చర్చోపచర్చలు

గుంటూరు, ఆగస్టు 9, సీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలలో తిరుగుబావుటా ఎగురవేయడానికి రెడీ అవుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోందా? తమ రాజకీయ భవిష్యత్ పై భయం వారిని వైసీపీకి దూరం చేస్తోందా? అంటే పరిశీలకులు ఔననే అంటున్నారు. ఇప్పటికే వైసీపీకి లోక్ సభలో ఒక రెబల్ ఎంపీ ఉన్నారు. ఆయనకు తోడుగా మరో ఎంపీ తిరుగుబావుటా ఎగుర వేశారా అన్న అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. వైసీపీ ఎంపీ లావు కృష్ణ దేవరాయులు లోక్ సభలో చేసిన ప్రసంగం వైసీపీలో ప్రకంపనలు సృష్టిస్తోంది. లోకసభ వేదికగా ఆయన మాట్లాడిన ప్రతి మాటా జగన్ సర్కార్ ను వేలెత్తి చూపినట్లుగానే ఉన్నాయి. ప్రభుత్వ విధానాలను పరొక్షంగా విమర్శించిన కారణంతో జగన్ పార్టీ సొంత పార్టీ ఎంపీ రఘురామకృష్ణం రాజుపై కక్ష కట్టింది. కేసులు పెట్టింది. సీఐడీ పోలీసులు మ్యాన్ హ్యాండిల్ చేసినా స్పందించలేదు. అంతే కాదు.. గత కొన్నేళ్లుగా ఆయన కనీసం రాష్ట్రంలో అడుగుపెట్టే పరిస్థితి కూడా లేకుండా చేసింది. సొంత నియోజకవర్గంలో అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ జరిగి.. ఆ కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరైనా కూడా రఘురామకృష్ణంరాజు రాలేకపోయారంటేనే రాష్ట్రంలో పరిస్థితులు ఎలా ఉన్నాయన్నది ఇట్టే అవగతమౌతుంది. ఇప్పుడు అదే కోవలో నర్సరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయులు ప్రభుత్వ డేటాచోరీ అంశంపై పార్లమెంట్‌లో పరోక్షంగా మాట్లాడి వైసీపీలో కలకలం రేపారు. వ్యక్తిగత డేటా రక్షణ బిల్లుపై పార్లమెంట్ లో చర్చలో పాల్గొని ప్రభుత్వాలు సేకరించే వ్యక్తిగత వివరాలు సంక్షేమ పథకాల అమలు కోసం కాకుండా ఓటర్లను ప్రభావితం చేసేందుకు వాడుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలా దుర్వినియోగం కాకుండా అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం.. డేటా చౌర్యం, దుర్వినియోగం అనగానే ఎవరికైకా ముందుగా గుర్తుకు వచ్చేది జగన్ ప్రభుత్వమే. ఇటీవల జనసేనాని పవన్ కల్యాణ్ వలంటీర్ల ద్వారా జగన్ సర్కార్ డేటా చౌర్యానికి పాల్పడుతోందని తీవ్ర ఆరోపణలు చేశారు. అలా చోరీ చేసిన డేటాను హైదరాబాద్ నానక్ రామ్ గూడలో భద్రపరిచారనీ విమర్శించారు. ఆ చోరీ చేసిన డేటాను ఓ ప్రైవేటు కంపెనీకి చేసి.. ఓటర్లను ప్రభావితం చేసే కుట్ర చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశాయి. వైసీపీ ఎంపీ లావు కృష్ణదేవరాయులు లోక్ సభలో డేటా చౌర్యం గురించి మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం ఎదుర్కొంటున్న విమర్శలనే ఏపీ సర్కార్ అన్న మాట ఎత్తకుండా మాట్లాడారు. పేరెత్తి నిజం నిర్భయంగా చెప్పలేకపోయినా.. పరోక్షంగా జగన్ సర్కార్ పై వస్తున్న ఆరోపణలనే ప్రస్తావించి వాటిని కట్టడి చేయాల్సిన అవసరం ఉందని కుండబద్దలు కొట్టేశారు. లోక్ సభలో ఆయన ప్రసంగంపై వైసీపీలో తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోంది.మరో ఎంపీ జగన్ కు రెబల్ గా మారారని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. లావు ప్రసంగం తరువాత జగన్ సర్కార్ ఎలా స్పందిస్తుందన్నది చూడాల్సి ఉంది. చాలా కాలంగా లావు కృష్ణ దేవరాయులు జగన్ తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారనీ, అలాగే తనకు వచ్చే ఎన్నికలలో పార్టీ టికెట్ లభించే అవకాశాలు లేవని తన సన్నిహితుల వద్ద పలుమార్లు చెప్పారనీ వైసీపీ శ్రేణులే అంటున్నాయి. ఈ నేపథ్యంలోనే డేటా చౌర్యంపై లోక్ సభ వేదికగా లావు చేసిన ప్రసంగం అత్యంత రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.ఇక ఎంపీల విషయం పక్కన పెడితే.. వచ్చే ఎన్నికలలో పార్టీ టికెట్ లభించే అవకాశం లేని పలువురు వైసీపీ ఎమ్మెల్యేలలు కూడా ధిక్కార స్వరం వినిపించేందుకు సిద్ధపడుతున్నారనీ, ఎన్నికల సమయం దగ్గరపడే కొద్దీ వైసీపీలో అసంతృప్తి మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని, సొంత పార్టీలోనే జగన్ పట్ల వ్యతిరేకత వ్యక్తమౌతున్నదనీ, నెల్లూరు, తూర్పుగోదావరి సహా పలు జిల్లాలలో నాయకుల మధ్య నెలకొన్న తీవ్ర విభేదాలే తేటతెల్లం చేస్తున్నాయి.

## సైలెంట్ గా మారిపోయిన గోరంట్ల

అనంతపురం, ఆగస్టు 9, గోరంట్ల మాధవ్.. గతంలో ఈ పేరు చెబితే ఒక వైబ్రేషన్ ఉండేది. కానీ ఇప్పుడు? పేలని టపాసులా సైలెంట్ గా కనిపిస్తున్నారాయన. పోలీసు అధికారిగా ఉన్నప్పుడు నిత్యం వివాదాలతోనే సావాసం చేసేవారు. ఎంపీ అయ్యాక కూడా ఆయన స్టైల్ ఏ మాత్రం మారలేదు. నిత్యం ఏదో ఒక స్టేట్ మెంట్ తో వార్తల్లో నిలిచేవారు. కార్యక్రమం ఏదైనా అటెన్షన్ మాత్రం తన వైపే ఉండేలా చూసుకునేవారాయన. ఎక్కడైనా స్పేస్ లేకపోతే తనకంటూ ఒక స్పేస్ క్రియేట్ చేసుకుని మరీ? ఏదో ఒక విధంగా వార్తల్లో నిలిచేవారు ఎంపీ. వివాదాలు పెరుగుతున్నా? తగ్గేదే లే అన్నట్టుగా ముందుకు వెళ్ళారు. అయితే ? సరిగ్గా ఏడాది క్రితం జరిగిన ఆ ఘటన.. ఆ ఒకే ఒక్క వీడియో వివాదం మాధవ్ పొలిటికల్ కెరీర్‌తో పాటు వ్యక్తిగత జీవితాన్ని కూడా పూర్తిగా మార్చేసిందట. ఇంకా చెప్పాలంటే? ఆ వివాదాస్పద వీడియో.. ఎంపీ జీవితంలోనే చెరగిన మచ్చగా మిగిలిపోయింది. ఎంత కాదన్నా.. ఆ వీడియోలో ఉన్నది నేనుకాదు, మార్ఫింగ్ అని ఎన్ని కబుర్లు చెప్పినా? జనం మాత్రం నమ్మలేదు.వీడియో వ్యవహారం తర్వాత మరో వివాదంలో చిక్కుకున్నారు మాధవ్. అనంతపురం సిటీలోని 80 ఫీట్ రోడ్డులో మూడేళ్లుగా ఉంటున్నారాయన. అయితే ఆ ఇంటి అద్దెకు సంబంధించిన విషయంపై పెద్ద గొడవే జరిగింది. ఎంపీ మూడేళ్ళ నుంచి తనకు రెంట్ ఇవ్వడం లేదని, అలాగే కరెంట్ బిల్లు కూడా కట్టడం లేదని ఎంపీతో గొడవపడ్డారు ఇంటి ఓనర్. ఈ వ్యవహారంలో కొందరు పోలీస్ అధికారులు మధ్యవర్తం చేసి రాజీ కుదిర్చారట. ఇది కూడా అప్పట్లో పెద్ద న్యూస్ గా మారింది. ఇక టైం బ్యాడ్ అనుకున్నారో? లేక పోలీస్ ఆఫీసర్ డ్యూటీకి, పొలిటీషియన్ పాత్రకు తేడా ఉంటుందని జ్ఞాన నేత్రాలు తెరుచుకున్నాయోగానీ?అద్దె విషయం సెటిల్ చేసిన తర్వాత పూర్తిగా సైలెంటైపోయారాయన. ఎక్కడైనా ప్రోగ్రాం జరిగితే వచ్చామా వెళ్ళామా అన్నట్టుగానే ఉంది ప్రస్తుతం వ్యవహారం. వరస వివాదాలు వెంటాడుతున్న క్రమంలో ఆయన ఏకంగా వాట్సాప్ వాడటం కూడా మానేసినట్టు చెబుతున్నారు సన్నిహితులు. ముఖ్యమైన విషయాలను కూడా ఫోన్లో అస్సలు మాట్లాడటం లేదట. ఎవరైనా ఎప్పుడైనా మాట్లాడాలంటే నేరుగా వచ్చి పొమ్మంటున్నారట. స్మార్ట్ ఫోన్ యుగంలో ఒక ఎంపీ వాట్సాప్ వాడటం లేదంటే నమ్మశక్యంగా లేకున్నా?వరుస వివాదాల క్రమంలో ఆయన వాట్సాప్ ను పూర్తిగా పక్కన పెట్టేసారన్నదే సన్నిహితుల మాట.మరోవైపు ప్రస్తుతం మాధవ్ అడుగులు ఎటువైపు అన్నది కూడా అర్థం కాని పరిస్థితి. ఈయన విషయంలో అధిష్టానం మనసులో ఏముందన్నది కూడా అంతు చిక్కడం లేదట. అయితే ప్రస్తుతం అనంతపురం జిల్లాలో ఉన్న ఇద్దరు ఎంపీలను మారుస్తారన్న ప్రచారం జరుగుతోంది. వచ్చే ఎన్నికలలో ఎంపీలు కాస్తా ఎమ్మెల్యే లుగా బరిలోకి దిగుతున్నారని అనుచరులు చెబుతున్నారు. మొత్తం మీద ఒకప్పుడు ఫైర్ బ్రాండ్ గా కనిపించిన.. గోరంట్ల మాధవ్ ఇప్పుడు మౌనంగా ఉండటం, అదీ స్మార్ట్ ఫోన్ వాడటం లేదనడం ఆశ్చర్యంగా ఉందంటున్నాయి రాజకీయ వర్గాలు.

## ఇవాళ్టి నుంచి ఉద్యోగుల సమ్మె

గుంటూరు, ఆగస్టు 9, ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్ ఉద్యోగుల సమ్మె కొనసాగుతోంది. ఈనెల 9వ తేదీన పెన్ డైన్, సెల్ ఫోన్ డౌన్ చేయాలని విద్యుత్ ఉద్యోగులు నిర్ణయించుకున్నారు. ఈ మేరకు ట్రాన్స్ కో, జెన్ కో, డిస్కంల ఉద్యోగులు ఉద్యమ కార్యాచరణ ప్రకటించారు. జులై నెలాఖరు నుంచి విద్యుత్ ఉద్యోగులు నల్ల బ్యాడ్?లతో విధులకు హాజరవుతున్న విషయం తెలిసిందే. 9వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతుండగా.. 10వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని ఉద్యోగులు హెచ్చరించారు. ఉద్యోగుల ఆందోళన నేపథ్యంలో విద్యుత్ సౌధ పరిసరాల్లో పోలీసుల బందోబస్తును విజయవాడ నగర డీసీపీ విశాల్ గున్నీ పరిశీలించారు. ఉద్యోగుల ముసుగులో అసాంఘీక శక్తులు నగరంలోకి చొరబడి అలజడి సృష్టించే అవకాశం ఉన్నందున మందుస్తు చర్యల్లో బాగంగానే గస్తీ ఏర్పాటు చేశామని డీసీపీ వెల్లడించారు. దశలవారీగా రిలే నిరాహార దీక్షలు చేయడానికి ఏపీ విద్యుత్ ఉద్యోగుల ఐకాస నేతలు గత నెలలోనే పిలుపునిచ్చారు. ముందుగా జులై 27వ తేదీన భోజన విరామంలో నల్ల బ్యాడ్జీలతో విద్యుత్ ఉద్యోగులు నిరసనను ప్రారంభించారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించటంలో జగన్ ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోందని జులై 27వ తేదీ నుంచి విద్యుత్ సిబ్బంది నిరసనకు సిద్ధమయ్యారు. సమ్మె, ఆందోళనల నోటీసును విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యచరణ సమితి ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కోల ఎండీలకు, డిస్కంల సీఎండీలకు అందజేశారు. తొలి దశలో జులై 27 తేదీ నుంచి మొదలు పెట్టనున్న నిరసన కార్యక్రమాలు, ఆందోళనలు ఆగస్టు 9 తేదీ వరకు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ సమయంలో తమ సమస్యలు పరిష్కరిస్తే నిరవధిక సమ్మెను విరమించుకుంటానమి చెప్పారు. ఆ ఆందోళనలు, నిరసనలలో రాష్ట్రంలోని అన్ని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, డివిజన్, జోనల్, ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కంల కార్పొరేట్ ఆఫీసులలో సేవలు అందిస్తున్న సిబ్బంది పాల్గొననున్నారు. లేనిపక్షంలో ఆగస్టు 10వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు దిగనున్నట్లు స్పష్టం చేశారు. ఆగస్టు 10వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపట్టి తమ సమస్యలు పరిష్కరించుకుంటామని అన్నారు. గతంలో పలుమార్లు చర్చలు జరిపినా యాజమాన్యాలు తమ సమస్యలకు పరిష్కారం చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో సమ్మెకు దిగడం తప్ప మరోక మార్గం లేదని భావించి గురువారం నోటీసులు ఇచ్చారు. తమ సమ్మెతో సమస్యలు వస్తాయని, పరిశ్రమలు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతాయని కనుక చర్చల ద్వారా పరిష్కరించడం సరైన విధానమని విద్యుత్ ఉద్యోగుల ఐకాస చెబుతోంది.

## మూలపేట పోర్టు నిర్వాసితుల భూములను పరిశీలించిన సిపిఐ బృందం

శ్రీకాకుళం సంతబొమ్మాలి మండలంలో ఉన్న మూలపేట, విష్ణు చక్రం గ్రామల ప్రజల సమస్యలపై చర్చించడం జరిగింది.అనంతరం విశ్వసముద్ర కంపెనీ ప్రైవేట్ సైన్యం 200 మంది పోలీసులతో ఈ నెల 3వ తేదీన నిర్వాసితుల వ్యవసాయ భూములను జెసిబి లతో నాశనం చేసి గ్రామాల్లో భయానక వాతావరణం సృష్టించారు. అనంతరం ఈరోజు గ్రామాల నిర్వసితులతో కలిసి ధ్వంసమైన భూములను పరిశీలించి గ్రామ ప్రజలను ఉద్దేశించి సిపిఐ పార్టీ నాయకులు చాపర వెంకటరమణ, మొజ్జాడ యుగంధర్, కొన్న. శ్రీనివాసరావు, గ్రామ నాయకులు జీరు సుందర్రావు, నారం నాయుడు, కేశవరావు తదితరులు మీడియాను ఉద్దేశించి మాట్లాడారు. నిర్వాసితుల న్యాయమైన సమస్యలు అధికారులు గ్రామ ప్రజలతో చర్చించి ప్రతి ఎకరాకు 50 లక్షలు పంటను ధ్వంసం చేసిన భూములకు ఎకరాకు లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, 2025వ సంవత్సరం వరకు కట్ ఆఫ్ డేట్ ను పొడిగించాలని నిర్వాసితులకు ఆమోదయోగ్యమైన స్థలంలో ఇల్లు కట్టించే ఇవ్వాలని, లేదా ఇల్లు కట్టుకోవడానికి 50 లక్షలు పరిహారం ఇవ్వాలని, పోలీసుల దౌర్జన్యాన్ని ఆపాలని డిమాండ్ చేశారు.

## మురికి కాలువలను శుభ్రం చేసి చిన్నారులను వ్యాధుల భారీ నుండి కాపాడండి బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రమేష్





ఆదోని, ఆగష్టు 9 విభారె న్యూస్ :ఫెయిత్ హోమ్ ఆశ్రమ పాఠశాల పరిసరాల్లో ప్రభుత్వం వారు పరిశుభ్రత పాటించి చిన్నారులను వ్యాధుల బారి నుండి కాపాడాలని బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రమేష్ కోరారు.బుధువారం నాడు స్థానిక మండిగిరి రెండవ సచివాలయం సిబ్బందిని కలిసి సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రమేష్ మాట్లాడుతూ ఆదోని పట్టణంలోని తాలూకా పోలీసు స్టేషన్ వెనుక భాగంలో ఉన్న ఫెయిత్ హోమ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సచివాలయ సిబ్బంది బి.డి.ఎన్.ఎఫ్ ఆధ్వర్యంలో కోరారు.ఆశ్రమం పక్కన ఉన్న మురికి కాలువ పూడిక మరియు ముళ్ళ చెట్లు ఉండడంతో మురికి నీరు మొత్తం పరిసర ప్రాంతాల్లో ప్రవహించి దుర్వాసన వస్తుందని అన్నారు.పక్కనే ఫెయిత్ హోమ్ ఆశ్రమంలో ఉన్న చిన్నారులు మురికి కాలువ అశుభ్రత వలన వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సచివాలయంలోని పారిశుధ్య కార్మికుల సిబ్బంది స్పందించి మురికి కాలువను శుభ్రం చేయాలని కోరారు. అలాగే ఫెయిత్ హోమ్ రోడ్డులో వీధిస్థంబాలకు దీపాలు లేక ప్రజలు,చిన్నారులు అవస్థలు పడుతున్నారని తెలియజేశారు. తక్షణమే ఉన్నతాధికారులు,సచివాలయం సిబ్బంది స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని,మురికి కాలువను శుభ్రం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి.డి.ఎస్.ఎఫ్ నాయకులు లక్ష్మి రెడ్డి,సాయి,యోహాను,సాగర్,వెంకటేష్,గౌతమ్ పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలిసి.ఐ.టి.యు డిమాండ్





కర్నూలు, ఆగష్టు 9 విభారె న్యూస్ :కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం డి అంజిబాబు డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ కార్మికులు మున్సిపల్ కార్మికులు గ్రీన్ అంబాసిడర్స్ వివో ఏ ఆర్ పి లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు సుభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంజిబాబు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటాలు కొనసాగిస్తున్నారని కానీ ప్రభుత్వం మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చిన జగన్ హామీని అమలు పరచడంలో విఫలమయ్యారని ఆరోపించారు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు గ్రామాలలో వివో ఏ లను వేధింపులకు గురి చేస్తున్నారని అలాగే ఆర్పీలను వేధిస్తున్నారని వేధింపులను మానుకోవాలని డిమాండ్ చేశారుసిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు గ్రీన్ అంబాసిడర్స్ వేతనాలు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వేతనాలు చెల్లించాలని కోరారు లేదంటే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఈరన్న నారాయణస్వామి మోహన్ రాముడుబతకన్నా నాగరాజుతదితరులు పాల్గొన్నారు. డిఆర్ఓ వినతి పత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కుల వివక్షను మతోన్మాదాన్ని తరిమికొడదాం

### కెవిపిఎస్ ఆధ్వర్యంలో కుల మత ఉన్మాద దిష్టిబొమ్మ దగ్ధం




కర్నూలు, ఆగష్టు 9 విభారె న్యూస్ :భారత స్వాతంత్ర్యం కోసం అమరవీరులు కొనసాగించిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నేటికీ దేశంలో కొనసాగుతున్న కుల వివక్షతను మత ఉన్మాదాన్ని తరిమికొడదామని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనందబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి నారాయణ పిలుపునిచ్చారు.బుధవారం కర్నూలు పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు కెవిపిఎస్, వ్యకాసం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో క్విట్ కులవివక్ష, క్విట్ మతోన్మాదం అని నినదిస్తూ.. కుల, మత ఉన్మాద 10 అడుగుల రాకాసి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.కెవిపిఎస్ ఓల్డ్ సిటీ కార్యదర్శి ఆంధ్రా గురుస్వామి అధ్యక్షతన జరిగిన దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఆనంద్ బాబు, వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి నారాయణ, కాటికాపరి గుంతలు తీసే బేగరుల సంఘం జిల్లా కార్యదర్శి ఎన్ జి కృష్ణ, న్యాయవాది రవికుమార్, కెవిపిఎస్ మహిళా నాయకురాలు డి విజయమ్మ, ఓల్డ్ సిటీ అధ్యక్షులు ఆర్ రమణ మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే కుల అహంకారపు దాడులు జరుగుతున్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉంటే, రాష్ట్రంలో కర్నూలు జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. జిల్లాలో ఏదో ఒక మూలన ప్రతి పూట దళితులు, గిరిజనులపై దాడులు, దౌర్జన్యాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. అంటరానితనం, కుల వివక్షత, మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు జటిలంగా కొనసాగుతున్న ఈ జిల్లాలో వాటి నిర్మూలన కోసం చేస్తున్న ప్రయత్నాలు మాత్రం శూన్యమన్నారు. మొన్నటికి మొన్న మొహరం సందర్భంగా ఆస్పరి మండలం వలిగొండ గ్రామంలో, ఆలూరు మండలం కమ్మరిచేడు గ్రామంలో అలాయి చుట్టూ సావుసోని ఆడరాదు అంటూ దళితులపై దాడి చేశారన్నారు. మంత్రాలయం మండలం రచ్చుమరి గ్రామంలో ఏరువాక పున్నమి సందర్భంగా పారువేటలో పాల్గొన రాదని, పందాలలో ఆడరాదని దాడి చేశారన్నారు. ఇవేమో వ్యక్తిపై మరో వ్యక్తి చేసినటువంటి దాడి కాదని, అభాగ్యులైన దళితులపై కుల అహంకారంతో ఒక సమూహంగా చేసిన దాడి అన్నారు.ఇలాంటి ఘటనలు జరిగిన సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ లు ఘటన ప్రాంతాలను సందర్శించి బాధితులకు అండగా నిలిచి ధైర్యం చెప్పాలని పున్నయ్య కమిషన్ సిఫారసులు చెబుతున్న ఈ జిల్లాలో అలాంటి ప్రయత్నం మాత్రం జరగడం లేదన్నారు. మరోవైపు దేశంలో మత ఉన్మాద ఉగ్రవాదం పేట్రేగి పోతోందన్నారు. మణిపూర్ రాష్ట్రంలో మండుతున్న మంటలు చల్లారక ముందే, ఆ పక్కనున్న హర్యానా, ఉత్తర ప్రదేశ్, గుజరాత్, ఢిల్లీ లకు ఈ మంటలు వ్యాపించాయన్నారు. వాటిని నియంత్రించాల్సిన పాలకులు వాటిని ఆర్పకుండా ఆ మంటల్లోనే ఓట్ల కోసం చలి కాచుకుంటున్నారన్నారు.భారత రాజ్యాంగం లోని 13 నుండి 17 ఆర్టికల్స్ ద్వారా అంటరానితనాన్ని సంపూర్ణంగా నిర్మూలించాలని నిర్దేశించినా, చొరవలేని పాలకుల కారణంగా మూడు పూవులు ఆరు కాయలుగా విరాజిల్లుతున్నాయన్నారు. క్రిప్స్ రాయబారం తర్వాత భారత్ లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కుల వివక్షకు మత ఉన్మాదానికి వ్యతిరేకంగా కలిసి వచ్చే సంఘాలన్నిటినీ కలుపుకొని మరింత పెద్ద ఎత్తున ఉద్యమిద్దామని వారు పిలుపునిచ్చారు. ధర్నా కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు చిన్న రోశన్న, సుధాకర్, వెంకటేశ్వర్లు, చక్రపాణి, నాగరాజు, కిరణ్, ప్రదీప్, వ్యకాసం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట రాముడు, కెవిపిఎస్ పట్టణ నాయకులు సోమన్న, కిరణ్, శ్రీధర్, శీను, పవన్, సురేష్, లక్ష్మన్న, నడిపి వెంకటేష్ తోపాటు మరో పదిమంది పాల్గొన్నారు.

# పోస్టాఫీసు లలో 25 రూ జాతీయ జెండా




నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 09 విభారె న్యూస్ :-. జాతీయ జెండా ప్రతి పోస్టాఫీసు లలో 25 రూ లకే అందుబాటులో ఉంటాయని పోస్టల్ అధికారులు తెలిపారు. బుధవారం పోలీసు ప్రదాన కార్యాలయం నందు . జాతీయ జెండాను జిల్లా ఎస్పీ గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల తపాలా డివిజన్ అధికారులైన సూపరింటెండెంట్ పార్వతి ,ఎస్ .శ్రీనివాస రెడ్డి మార్కెటింగ్ ఎగ్జిక్యూటర్ ,వి.వెంకటేశ్వర్ రెడ్డి. పాల్గొన్నారు. . ఈ సంధర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం 76 వ స్వాతంత్ర దినోత్సవ వేడులకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం హర్ ఘర్ తిరంగా 2.0 ప్రచార కార్యక్రమంలో భాగంగా పోస్టాఫీసుల్లో త్రివర్ణ పతాకాలను రేపటి నుండి 15 వ తేదీ వరకు అందుబాటులో ఉంచనుంది. ప్రతీ ఇంటికి త్రివర్ణ పతాకం అందించేందుకు పోస్టాఫీసులు వేదిక కానున్నాయి. ఈ క్రమంలో ప్రతి కేంద్ర ప్రభుత్వం పోస్టాఫీసుల్లో రూ.25లకు జాతీయ జెండాలను అందించనుంది. దీనిలో భాగంగా జాతీయ జెండాలను పొందాలనుకునేవారు డిపార్ట్‌మెంట్ ఈ-పోస్టాఫీసు ద్వారా కూడా పొందవచ్చు. లేదా తపాలా శాఖ వెబ్ పోర్టల్ ద్వారా జాతీయ జెండాను ఆన్‌లైన్‌లో పొందవచ్చు . అలాగే జాతీయ జెండాను దగ్గరలోని పోస్టాఫీసుల్లో ఆఫ్‌లైన్ విధానంలో రూ.25 ల కు పొందవచ్చు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఇంటిపైన త్రివర్ణ పతాకం ఎగరాలని జిల్లా ఎస్పీ గారు కోరారు.

# వైఎస్సార్ షాదీ తోఫా జిల్లాలో 982 మంది జంటలకు 8,35,95,000 జమ

### జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 09 విభారె న్యూస్ :-జిల్లాలో వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాల కింద మూడవ విడతలో అర్హులైన 982 మంది లబ్ధిదారులకు 8,35,95,000.రూ. జమ చేశామని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైఎస్సార్ కళ్యాణమస్తు/వైఎస్సార్ షాదీ తోఫా కింద ఏప్రిల్ - జూన్ 2003 త్రైమాసికంలో వివాహం చేసుకున్న వారికి బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారు . నంద్యాల కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ పి పి నాగిరెడ్డి, మైనార్టీ ప్రభుత్వ సలహా దారుడు హాబీబుల్లా, ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ శశికళా రెడ్డి, హస్త కళల డైరెక్టర్ సునీత అమృత రాజ్, ఎపి స్టేట్ ఇరిగేషన్ చైర్పర్సన్ గిరిజ, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, సంక్షేమ శాఖ డిడి చింతామణి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ నూతనంగా వివాహం చేసుకున్న పేద జంటల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాల కింద నంద్యాల జిల్లాలో మూడవ విడతలో అర్హులైన 982 మంది జంటలకు 8,35,95,000 రూపాయలు జమ చేశామన్నారు. గత రెండవ విడతలో 419 మంది లబ్ధిదారులకు 3,21,85,000 రూపాయలు జమ చేశామన్నారు.ఏప్రిల్?జూన్ త్రైమాసికంలో పెళ్లి చేసుకున్న ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 127 మంది జంటలకు, బనగానపల్లిలో 174 మందికి, నందికొట్కూర్ లో 194 మందికి, డోన్ లో 133 మందికి, నంద్యాలలో 161 మందికి, పాణ్యంలో 64 మందికి, శ్రీశైలంలో 129 మంది వెరసి మొత్తం 982 మంది లబ్ధిదారులకు 8,35,95,000 రూపాయలు పెళ్లికూతుర్ల తల్లుల ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగిందన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్మన్, మార్కెట్ చైర్మన్ తదితరుల చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కును అందజేశారు.

## ఓటు నమోదు కార్యక్రమం పై అవగాహన సదస్సు

నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 09 విభారె న్యూస్ :- నంద్యాల పట్టణంలో బుధవారం మహిళా కళాశాలలో 18 సంవత్సరాలు పైబడిన వారికి ఓటు నమోదు చేసుకోవాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎల్ ఓలు వైసీపీ నేత సాయిరామ్ రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ . ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని కావున 2024 ,18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారు కూడా ఇప్పుడు ఓటు నమోదు చేసుకునే అవకాశం కేంద్ర మరియు రాష్ట్ర ఎన్నికల సంఘం కల్పించిందని అన్నారు. ఓటు నమోదు తో పాటు పేరులో కానీ తండ్రి పేరులో కానీ చిరునామాలో కానీ సవరణ చేసుకునే అవకాశం కూడా కల్పించడం జరిగిందన్నారు. ఓటు ఒక స్థానం నుంచి మరో స్థానానికి బదిలీ చేసుకునే అవకాశం కూడా కల్పించడం జరిగిందన్నారు. ఓటుకు సంబంధించి ఇంకా ఏదైనా సమాచారం కావాలంటే మీ బూతు లెవెల్ ఆఫీసర్. కలవాల్సిందిగా సూచించారు.

## అక్రమ మద్యం పట్టివేసిన ఎస్ఐ మహేష్ కుమార్ వారి సిబ్బంది



పెద్దకడబూరు ఆగష్టు9:౧ ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలం కలుకుంట గ్రామ వెలపట వచ్చిన సమాచారం మేరకు పెద్దకడుబూరు ఎస్ఐ మహేష్ కుమార్ మరియు వారి సిబ్బంది కళ్లుకుంట గ్రామవెలుపల నబిసాబ్ దర్గా వద్ద అక్రమ మద్యం రవాణా చేస్తున్న నాగలాపురం గ్రామానికి చెందిన బోయ ఈరన్న, బోయ ఆంజనేయ, కళ్ళుకుంట గ్రామానికి చెందిన దుర్గప్ప, బోయ యువరాజు లపై రైడ్ చేసి వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 8 బాక్స్ ల (786 టెట్రా 90యం ఎల్ పాకెట్స్) కర్ణాటక అక్రమ మద్యంను మరియు రవాణా కు వినియోగించిన పల్సర్ మోటార్ సైకిల్ నీ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కి పంపడం జరిగింది

## భారీ శబ్ద కాలుష్యానికి కారణమైన 35 ద్విచక్ర వాహనాలు సీజ్



నంద్యాల ట్రాఫిక్ సి.ఐ షేక్ ఇస్మాయిల్నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 09 విభారె న్యూస్ :-నంద్యాల జిల్లా ఎస్పీ కె .రఘువీర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మరియు నంద్యాల డిఎస్పి. సి. మహేశ్వర రెడ్డి పర్యవేక్షణలో నంద్యాల ట్రాఫిక్ సి.ఐ షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలో శబ్ద కాలుష్యాన్ని కలిగిస్తున్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఇప్పటి వరకు 35 బుల్లెట్ వాహనాలను అధిక శబ్దం కలిగించే సైలెన్సర్లుతోపాటు సీజ్ చేశారు.కంపెనీ సైలెన్సర్లు మార్పించినారు. ఎక్కువ శబ్దం చేయు బుల్లెట్ వాహనాల వలన వయసు పై బడినవారు, హార్ట్ పేషంట్స్,చాలా ఇబ్బందులకు గురియావుచున్నారు. కావున ఎక్కువ శబ్దము చేయు సైలెన్సర్లు ఎవరైనా తమ బుల్లెట్ లకు గాని మరి ఏ ఇతర వాహనాలకు గానీ ఏర్పాటు చేసుకున్నట్లైయతే స్వచ్ఛందముగా మార్చుకొని తక్కువ శబ్దము వచ్చే సైలెన్సర్లను తమ వాహనాలకు ఏర్పాటు చేసుకోవాలి. ఒక వేల పోలీసుల తనిఖీలో ఎక్కువ శబ్దము చేయు సైలెన్సర్లను పట్టుకున్నయెడల మేరకు భారీ జరిమానా విదించడం జరుగుతుంది. కావున తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు వాడే వాహనాల సైలెన్సర్లపై నిఘా వేసి కౌన్సిలింగ్ చేసి శబ్ద కాలుష్య వలన కలుగు దుష్పరిణామాలను వివరించి పోలీసు వారికి సహకరించాలని కోరారు.

## రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులు

### మాబున్నిసా మున్సిపల్ ఛైర్ పర్సన్



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 09 విభారె న్యూస్ :- 22 వార్డు రైతునగరం పరిధిలో ఉన్న శిల్పా నగరంలో 76 లక్షలు వివిధ అభివృద్ధి పనులకు బుధవారం ఛైర్ పర్సన్ మాబున్నిసా కౌన్సిలర్ చంద్ర శేఖర్ రెడ్డి. మున్సిపల్ డీఈ జయ భారత్ రెడ్డి తో కలిసి భూమి పూజ చేశారు. ఛైర్ పర్సన్ మాబున్నిసా మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇంటి పేరు అయిన శిల్పా నగరంలో భూమి పూజ చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్న. రాజకీయాలకతీతంగా 42 వార్డులలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు . శిల్పా నగరంలో డ్రైనేజీ కాలువలకు 40. లక్షలు. సిమెంట్ రోడ్ల కు 36 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. పనులను తొందరగా మొదలు పెట్టాలని కాంట్రాక్టర్ నారాయణ రెడ్డి కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఛైర్ పర్సన్ మాబున్నిసా తో పాటు కౌన్సిలర్ చంద్ర శేఖర్ రెడ్డి. మున్సిపల్ డీఈ జయ భారత్ రెడ్డి. కాలనీ వాసులు గపూర్. బిఎస్ ఎన్ ఎల్ రవి. కేశాల్ రెడ్డి. సురేంద్ర. ధనుంజయుడు. ఏకాంబరం. రమణయ్య. కాంట్రాక్టరు నారాయణ రెడ్డి . వైసీపీ నేతలు. మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**